1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  బుధవారం 12 ఫిబ్రవరి 2025  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02  ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Wednessday 12 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

## తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో
# ఏపీ రూ. 87,000 కోట్ల లోటు



- 28వ తేదీలోగా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం
- రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచీగా మంత్రులు, కార్యదర్శుల సమావేశం
- వాట్సాప్ గవర్నెన్స్‌లో 158 సేవలు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి**

రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను బాగస్వామ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్ధేశించే విధంగా మరియు రాష్ట్రాభివృద్ధికి ఒక దిక్సూచీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అద్యక్షతన రాష్ట్ర మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖమాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలను ఈ సమావేశంలో జారీ చేయడం జరిగిందన్నారు. ఫైళ్ల క్లియరెన్సును వేగవంతం చేయాలని, ఫైనాన్స్ కు సంబంధించినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాస్సుకు సంబందించిన ఫైళ్లను సి.ఎస్.తో చర్చించి- మిగతా3లో

## ఫైళ్ల పరిశీలనలో
# వేగం పెరగాలి

- ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి
- సంపద సృష్టించి పేదలకు పంచాలి
- సమర్థ నాయకత్వం ఉంటేనే అది సాధ్యమవుతోంది
- గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుక బడిపోయాం
- ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం
- వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నాం
- 15 శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి
- ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి: సీఎం చంద్రబాబు




**అమరావతి**

మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించక పోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా.. ఏదో ఒక సవాల్ ఉండేదని.. కానీ ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన పాలనను తాము 8 నెలల్లో గాడిలో పెట్టే ప్రయత్నం చేశామన్నారు. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నామని వివరించారు. ఫైళ్ల పరిశీలనలో వేగం పెరగాల్సి ఉందని - మిగతా3లో

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే..
# కేసు నమోదు



- మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాం
- గత ప్రభుత్వంలో ధరలు పెంచదానికి అనేక రకాల మద్యాన్ని తీసుకువచ్చారు.
- గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు. ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. - మిగతా3లో



## పక్షపాతం లేని ఏఐని అభివృద్ధి చేద్దాం

- మానవాళికి దిశానిర్దేశం చేసేందుకు ఏఐ అవసరం
- లక్షలాది జీవితాలను మార్చేది ఏఐ
- ఫ్రాన్స్ ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోదీ..
- "మానవజాతి దిశను నిర్దేశించే ఏఐ యుగం ప్రారంభంలో మనం ఉన్నాం
- భారతదేశం తన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తనదైన భాషా ప్రధాన ఏఐ నమూనాను సృష్టిస్తోంది
- కంప్యూటింగ్ వనరులను సమీకరించడానికి ఇండియాకు ఒక ప్రత్యేకమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనా ఉంది

## గ్రామ స్వరాజ్య స్థాపనకు
# చర్యలెన్నో తీసుకున్నాం

- పార్టీ సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశం
- మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం
- స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం
- ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం
- స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది



**గుంటూరు**

స్థానిక ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం డైరీ 2025ని ఆయన ఆవిష్కరించారు. మన హయాంలో గ్రామ స్వరాజ్య స్థాపనకు అనేక చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల బలోపేతానికి ఎంతో కృషి చేశాం. ఆర్థికంగా వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైఎస్సార్‌సీపీ - మిగతా3లో

# ఈవీఎంల్లో డేటాను డిలీట్ చేయవద్దు

- ఈవీఎంల్లో నిక్షిప్తమైన డేటాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పిటిషన్
- డేటా డిలీట్ చేసే ప్రక్రియనుబ చేపట్టవద్దని ఎన్నికల కమిషన్‌కు ఆదేశం
- ఎన్నికల పూర్తియిన తర్వాత ఈవీఎంలకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారో చెప్పాలని ఈసీకి స్పష్టం
- వివిధమైన డేటాను ఈవీఎంల నుంచి తొలగించవద్దు
- అదే సమయంలో ఏ తరహా డేటాను అందులో రీలోడ్ చేయవద్దు'



# ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు..

- టీడీపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు..
- స్టీల్ ప్లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదు
- 7 నెలల్లో రాష్ట్రానికి ఎన్నో నిధులు తీసుకొచ్చాం
- వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారు



# ఏపీ ప్రయోజనాలను టీడీపీ వదిలేసింది

**న్యూఢిల్లీ:** పోలవరం ఏపీకి జీవనాడి అని,పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతుందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గురుమూర్తి, గొల్ల బాబూరావు, మేడ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైవీ సుబ్బారెడ్డి మంగళవారం(ఫిబ్రవరి11) మీడియాతో మాట్లాడారు. '150 టీఎంసీల సామర్థ్యం 115 టీఎంసీలకు పడిపోతుంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపైన దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. ఉద్యోగస్తులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలి. స్టీల్ ప్లాంట్‌కు ప్లాంటుకు అవసరమైన గనులు కేటాయించాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం? లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి. రాష్ట్ర ప్రయోజనాలపై టీడీపీ ఎంపీలు మాట్లాడాలి. వ్యక్తిగతంగా మా పైన, మా పార్టీ అధ్యక్షుడిపైన మాట్లాడడం మానుకోవాలి. మిర్చి రైతులకు మద్దతు ధర లేకుండా పోయింది. మిర్చి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ హయాంలో మేము మార్కెట్ జోక్యం ద్వారా రైతులను ఆదుకున్నాం'అని వైవీసుబ్బారెడ్డి తెలిపారు.

ఎత్తు తగ్గిస్తే బనకచర్లకు నీళ్లు సాధ్యం కాదు: మిథున్‌రెడ్డి

పోలవరం ప్రాజెక్టుకు రూ. 60 వేల కోట్ల ఖర్చు అవుతుంది కానీ కేవలం రూ. 30,000 కోట్లతో ముగించాలని చూస్తున్నారు

పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల బనకచర్లకు నీళ్లు తరలించడం సాధ్యం కాదు

ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం 45 మీటర్ల ఎత్తు ఉండాలి

రాష్ట్రం నష్టపోతుంటే, టీడీపీ ఎంపీలు చూస్తూ కూర్చుంటున్నారు

రాష్ట్రంలో మెడికల్ సీట్లను సరెండర్ చేసేలా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోంది

వ్యక్తిగత ఆరోపణలకు పార్లమెంటును వేదికగా మార్చుకోవద్దు

**సీఎం రమేష్‌పై మిథున్‌రెడ్డి ఫైర్**

మద్యం విషయంలో తనపై సీఎం రమేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మంగళవారం (ఫిబ్రవరి11) లోక్‌సభలో అన్నారు. సీఎం రమేష్‌కు కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబు దగ్గరికి వెళ్లి మాట్లాడుకోవాలని చురకంటించారు. మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే తమపై సీఎం రమేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మార్గదర్శి కుంభకోణం అతిపెద్ద స్కామ్ అని, ఈ స్కామ్‌పై విచారణ జరగాల్సిందేనని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు.



**ఏపీపై కేంద్రం చిన్నచూపు: పిల్లి సుభాష్‌చంద్రబోస్**

బీహార్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఏపీక ఇవ్వడం లేదు

టీడీపీ ఎంపీలు రాజకీయ ద్వేషంతో చేసే వ్యక్తిగత విమర్శల వల్ల ఉపయోగం లేదు

పార్లమెంటును రాష్ట్ర ప్రయోజనాల కాపాడేందుకు సద్వినియోగం చేసుకోవాలి

టీడీపీ ఎంపీలు పార్లమెంటును దుర్వినియోగం చేస్తున్నారు

మేము మాట్లాడుతుంటే అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు

పోలవరం ఎత్తు తగ్గింపు రైల్వే జోను ఇతర అంశాలపై ఐక్యంగా పోరాడుదాం

ఏపీలో వ్యవసాయం సంక్షోభంలో పడింది

రైతులను ఆదుకోవాలని మేము అడుగుతుంటే టీడీపీ వారు సభలో అడ్డుకుంటున్నారు

రైతులను గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంది

ఏపీకి ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీ పడ్డారు: వైఎస్ అవినాష్‌రెడ్డి

విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయించడం చంద్రబాబు రాజీ పడ్డారు

25 వేలకోట్ల అప్పు కోసం ప్రత్యేక హోదాను వదిలేశారు

పోలవరం ఎత్తును కుదిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించింది

రూ. 57 వేలకోట్లకుగాను 30 వేలకోట్ల రూపాయలకు పోలవరాన్ని పరిమితం చేశారు

27 వేల కోట్ల గ్రాంట్ వదిలేశారు ఫలితంగా అమరావతికి 15000 కోట్ల అప్పు సాధించారు

పోలవరం ఎత్తును, కెపాసిటీ తగ్గించి రాష్ట్రాన్ని చంద్రబాబు మోసం చేస్తున్నారు

16 మంది ఎంపీల మద్దతు కేంద్ర ప్రభుత్వాన్ని నిలబెడుతున్న చంద్రబాబు, రాష్ట్ర ప్రయోజనాలను ఎందుకు కాపాడడం లేదు

చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారు

మేము ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు చేయడం లేదు

కడపలో స్టీల్ ప్లాంట్ కోసం జిందాల్‌ను తీసుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు

దాని ఫలితంగా ఆయన మహారాష్ట్రకు వెళ్లిపోయి మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారు

చంద్రబాబు చర్యల వల్ల యువత రైతులు నష్టపోయారు

9 నెలల్లో లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారు ఏ వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు రాజీపడుతున్నారు

కూటమి ప్రభుత్వం శిఖండి రాజకీయాలను మానుకోవాలి:గురుమూర్తి

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నాపై దాడికి పాల్పడ్డారు

ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డులో ఖూనీ చేశారూ

ఒక్కరే సభ్యులు ఉన్న టీడీపీ అప్రజాస్వామికంగా వ్యవహరించింది

పార్లమెంట్‌లో రాష్ట్రం పరువు తీయొద్దు

శిఖండి తరహా రాజకీయాలకు పాల్పడవద్దు

మాపై బురదజల్లే కార్యక్రమాలకు పాల్పడుతున్నారు

సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చి అప్పులు చేస్తున్నారు:గొల్లబాబూరావు

సూపర్ సిక్స్ పేరుతో జనం చెవులలో ఊదరగొట్టారు

ఒక్క హామీ కూడా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారు

చంద్రబాబు వల్ల మోసపోయామని జనం అంటున్నారు

వైఎస్ జగన్ మాటిస్తే వెనక్కి పోరు

రాష్ట్ర ప్రయోజనాలపై మేము టీడీపీతో కలిసి వస్తాం

తమిళనాడు కర్ణాటక ఎంపీల తరహాలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి

ఏపీకి న్యాయం జరగాలనే మా పోరాటం: మేడ రఘునాథ్‌రెడ్డి

తిరుపతి ఐఐటీకి అదనపు నిధులు కావాలి

తిరుపతిని నూతన రైల్వే డివిజన్ చేయాలని సభలో కోరా

పార్లమెంటులో ఏపీ పరువు తీయొద్దు

సాధ్యమైనంత ఎక్కువగా ఏపీకి నిధులు వెళ్లేలా మేమే చొరవ తీసుకుంటున్నాం

వ్యక్తిగత విమర్శలుమాని, రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ ఎంపీలు పనిచేయాలి

## ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు

**ఢిల్లీ:** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి అక్రమాలపై పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు టీడీపీ ఎంపీ సానా సతీష్ తెలిపారు. వారు చేసిన అటవీ భూముల అక్రమాలు, అక్రమ మైనింగ్, లిక్కర్ స్కాంకు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో చెప్పానన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం 2 వేల కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. విచారణలో అన్ని తేలుతాయని అన్నారు.

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు**

స్టీల్ ప్లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదని, 7 నెలల్లో రాష్టానికి ఎన్నో నిధులు తీసుకొచ్చామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగడం లేదని స్టీల్ కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. ఈ క్రమంలోనే పోలవరంపై వైసీపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం పోలవరం మొదటి ఫేస్‌లో 41 మీటర్లు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శిక్ష అనుభవించాల్సిందే**

వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారని, వైసీపీ ఎంపీలు తమ వెంట నడవాల్సిన అవసరం లేదని సూచించారు. మిథున్ రెడ్డి, ఇతరులు నేరం రుజువైతే శిక్ష అనుభవించాల్సిందేనని, రాజకీయ కక్ష సాధింపుకు దిగితే ఇప్పటికే అరెస్టు అయ్యేవారని చెప్పుకొచ్చారు.

## తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డీపీలో ఏపీ రూ. 87,000 కోట్ల లోటు

-మొదటిపేజీ తరువాయి

తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీసు అమలుపై సమీక్షిస్తూ ఈ మాసాంతానికల్లా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల సమస్యలను ఓప్పిగ్గా వినాలని, వారితో దురుసుగా ప్రవర్తించ వద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" విజన్‌ను అనుసరించి 15% వృద్ధి రేటును సాధించడా నికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించా రన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించార న్నారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషిచేయాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలన్నారు. వాట్సాప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ఈ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయా న్ని తెలుసుకోవాలని ముఖ్యమం త్రి ఆదేశించారన్నారు. వాయిస్-ఎనేబుల్డ్ సేవలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఆయన తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు




-మొదటిపేజీ తరువాయి

అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గత ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల అప్పులు ఆటోమేటిక్‌గా చెల్లింపులు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## ప్రభుత్వానికి రుణ మంజూరు పత్రాలు అందజేసిన హడ్కో ప్రతినిధులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో) రుణం మంజూరు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన మంజూరు పత్రాలను ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు హడ్కో ప్రతినిధులు అందజేశారు. మంగళవారం విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో కమిషనర్ కన్నబాబుకు హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్(లా) ఎస్.ఎం. శ్రీనివాస్, జాయింట్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్స్) కె. విజయ్ కుమార్ అందజేశారు. నేటి నుంచి నాలుగు మాసాలలో ఈ లోన్ అగ్రిమెంట్ వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబును హడ్కో ప్రతినిధులు కోరారు. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల రుణాన్ని హడ్కో అందజేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు గతంలో ముంబైలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో హడ్కో ఆమోదించిన విషయం విధితమే. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనులు ఊపుందుకొన్నాయి. అయితే రాజధాని నిర్మాణానికి రుణం కోసం హడ్కోను ప్రభుత్వం సంప్రదించింది. ఆ క్రమంలో హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టితో మంత్రి నారాయణ గతేడాది అక్టోబర్‌లో సమావేశమై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరు తెన్నులను మంత్రి నారాయణ హడ్కో సీఎండీకి సోదాహరణగా వివరించారు. అనంతరం రాజధాని నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని ముంబైలో జరిగిన హడ్కో సమావేశంలో నిర్ణయించారు. దీంతో రుణాల మంజూరు పత్రాలను సీఆర్‌డీఏ కమిషనర్‌కు హడ్కో ప్రతినిధులు అందజేశారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. ఏపీకి మూడు రాజధానులంటూ ఆయన అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనకు దిగారు. నాటి నుంచి 2024 అసెంబ్లీ నాటి వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ప్రతిపక్ష నేతగా ఇదే వైఎస్ జగన్ రాజధాని అమరావతికి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి మాట మార్చి మడం తిప్పడంతో.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఓటర్లు కట్టబెట్టారు. ఇక చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సహాయ సహకారాలు కోరింది.

# ఫైళ్ల పరిశీలనలో వేగం పెరగాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఇది ఎవరినో ఎత్తి చూపే ప్రయత్నం అయితే కాదని.. ఇది వ్యవస్థ మెరుగుపడాలనే తమ ఉద్దేశ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.

పేరుకు పోతున్న ఫైల్లు రెడ్ టేపీజం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఫైళ్ల క్లియరెన్సులో మంత్రులు, అధికారులు వేగం పెరగాలని, ఆర్థికేతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు కార్యదర్శులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సు ప్రక్రియ వేగవంతం చేయాలని, వివిధ శాఖల్లో ఈ-ఆఫీసు ఫైళ్ల క్లియరెన్సు జరుగుతున్న క్రమం పై ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

పభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు




రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సంపద సృష్టించి పేదలకు పంచాలన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అది సాధ్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుక బడిపోయామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రేపటికి మన ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అవుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు అంగీకరించలేదని.. అందుకే మనపై విశ్వాసం పెట్టుకొని భారీ మద్దతు ఇచ్చారన్నారు.

అలాగే ఇప్పటికే ఏడు శ్వేత పత్రాలు ఇచ్చామని వివరించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నామన్నారు. 15 శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. అప్పులు సైతం తీర్చాలన్నారు. వనరులు అవేనని.. అధికారులు సైతం వాళ్లేనని.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత అవసరమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు.. మంత్రులతోపాటు ఉన్నతాధికారులక ఉద్బోద చేశారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు చర్యలెన్నో తీసుకున్నాం



-మొదటిపేజీ తరువాయి

ఎప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మల్లాది విష్ణు, గడికోట శ్రీకాంత్ రెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ఎంపీపీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరకపూడి గాంధీ, కడప మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూలో కాదు.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటల్లోనే ఉంది కల్తీ

తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంలో సిట్ జరిపిన అరెస్టులకు సంబంధించి రిమాండ్ రిపోర్టుల్లో ఎక్కడా లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు పేర్కొనలేదని టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియా.. నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నిర్ధారించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి, ఇకనైనా తప్పుడు ప్రచారం ఆపకపోతే దేవదేవుని ఆగ్రహానికి గురవడం ఖాయమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు, ఆలోచనల్లోనే కల్తీ కొవ్వు ఉందని.. లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ జరిగే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు.

**ఆ విషయం రిమాండ్ రిపోర్టులో లేదు:**

నిందితుల రిమాండ్ రిపోర్టులో నెయ్యి కల్తీ జరిగిందని సిట్ చెప్పలేదు. అయినా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సహా ఎల్లో మీడియాలో మాత్రం నెయ్యి కల్తీ జరిగిందని నిర్ధారణ జరిగిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోలే బాబా డెయిరీ, వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీ చేసిన తప్పులపై మాత్రమే సిట్ విచారణ జరిపి రిమాండ్ బాధ్యులను రిమాండ్‌కి తరలించింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఎక్కడా నెయ్యి కల్తీపై మాట్లాడలేదు. టెండర్ల అవకతవకలపై మాత్రమే విచారణ జరుగుతోంది. దానికి సంబంధించే నలుగురిని అరెస్టు చేశారు.

**అయినా నిస్సిగ్గుగా దుష్ప్రచారం:**

కానీ, చంద్రబాబు మాత్రం వైఎస్సార్సీపీ మీద నిందలు మోపడానికి లడ్డూ తయారీ కోసం పంది కొవ్వును ఉపయోగించారని ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను కించపరిచారు. పవన్ కళ్యాణ్ మరింత ముందుకెళ్లి సనాతన ధర్మ పరిరక్షణ కోసం తానే ఆవిర్భవించినట్టు వేషం కట్టి బిల్డప్ ఇచ్చాడు. తిరుపతిలో పవన్ ముందుకు వెళ్లి పవానంద స్వామి వేషంలో సనాతనధర్మం కోసం నడుం బిగించాను అని, తిరుపతిలో లడ్డూను నీచులు అపవిత్రం చేశారు అని మాట్లాడారు. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూడా కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూలే పంపారని డిప్యూటీ సీఎం పవనానంద స్వామి తీవ్రమైన నిరాధార ఆరోపణలు చేశారు..

## ప్రపంచ కప్‌ను సాధించినందుకు కలెక్టర్ అభినందనలు


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఖో ఖో క్రీడలు అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచానికి పరిచయం చేసి, మొదటి సారిగా ప్రపంచంలో 20 దేశాలు పోటీలో తలపడి,ఫైనల్ మ్యాచ్ నేపాల్, ఇండియా దేశాలు తలపడి విశ్వవిఖ్యాత "ప్రపంచ కప్"ను భారత్ సొంతంచేసుకుంది. ప్రపంచంలోని 195 దేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జగన్ పాలనకు భిన్నంగా చంద్రబాబు పాలన సాగేనా





## ఇద్దరి పాలన పై బేరీజు వేసుకుంటున్న ప్రజలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 11)

అనుకూలురకు ఒకలా..ఇతరులకు మరోలా వ్యవస్థలు పనిచేశాయి. అదేమని ప్రశ్నించినోళ్లపై ఉక్కుపాదం మోపారు. ఊరూరా భూబకాసురులు పుట్టుకొచ్చారు. విలువైన స్థలాలను ఆరగించారు. నిర్వహణ లేక రహదారులు రక్తమోడాయి. పట్టించుకునేవారు కానరాక చేతివఅత్తులు కునారిల్లాయి. మాటల్లో రంగుల సినిమా చూపించి ఆచరణలో నిధులివ్వకపోవడంతో సరస్వతీ నిలయాలు బోసిపోయాయి. పరిశ్రమలు పరారై ఉపాధి కోసం జనం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చింది. గత అయిదేళ్ల వైసీపీ ఏలుబడిలో విధ్వంసానికి ఇవి కొన్ని నిదర్శనాలు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, అవకాశవాదం, అధికార దాహంతో సాగిన పాలనపై జనం తిరుగుబావుటా ఎగరేశారు. నిరంకుశ విధానాలకు గత ఏడాది మే 13 నాటి సార్వత్రిక ఎన్నికల్లో చరమగీతం పాడారు. మీటనొక్కి కూటమికి జైకొట్టారు. గత ఏడాది జూన్ 12న కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. వైసీపీ పాపాలను కడిగేస్తూ ప్రజా సంక్షేమం దిశగా అడుగులేస్తోంది. సూపర్ సిక్స్ కొట్టడానికి ఒక్కో రంగాన్ని గాడిన పెట్టే పనిలో పడింది. ప్రజా సంక్షేమం పరిఢవిల్లేలా, అభివృద్ధి ఉరకలెత్తేలా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

### కూటమి అభ్యర్థులదే విజయం

జిల్లాల పునర్విభజన తర్వాత ప్రకాశంలో మిగిలిన నియోజకవర్గాలు ఎనిమిది. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఒంగోలు, కొండపి, సంతనూతలపాడు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరిలో గెలుపొందారు. యర్రగొండపాలెం, దర్శిలో చావు తప్పి కన్నులొట్టబోయిన చందంగా వైసీపీ గెలుపును నమోదు చేసుకుంది.

### పెంచిన పింఛన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు వఅద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళా పింఛను మొత్తాన్ని రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేలకు పెంచారు. ఏప్రిల్, మే, జూన్ నెలకు రూ.వెయ్యి చొప్పున కలిపి జులైలో ఒకేసారి రూ.ఏడు వేలు అందించారు. వంద శాతం వైకల్యంతో మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు, అనారోగ్యానికి గురైన వారికి నెలకు రూ.10 వేలు అందిస్తున్నారు. దివ్యాంగ పింఛన్ రూ.మూడు వేల నుంచి రూ.ఆరు వేలకు పెంచి వారికి భరోసా ఇచ్చారు. ప్రతినెల ఒకటో తేదీన, ఆ రోజు సెలవు వస్తే ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు నగదు అందిస్తున్నారు.

### ప్రతి ఇంటా దీపం వెలుగులు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఉచిత సిలిండర్ పథకం హామీని నెరవేర్చింది. గత ఏడాది అక్టోబరు 31న ఈ పథకాన్ని ప్రారంభించి పేదల కుటుంబాల్లో 'దీపం' కాంతులు నింపింది. ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్‌ను ఇచ్చే ఈ పథకం జిల్లాలోని 4,80,002 లబ్ధిదారుల ఇళ్లలో వెలుగుతోంది.

### ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

జిల్లాలో నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బాధితుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేపట్టింది. ప్రత్యేక బఅందాలను ఇంటింటికీ పంపి ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. ఇప్పటి వరకు 1,795 మంది క్యాన్సర్ బాధితులను గుర్తించింది.

### అందుబాటులోకి సబ్సిడీ రుణాలు

స్వయం ఉపాధి నిమిత్తం రాయితీ రుణాలు కూడా ఇవ్వకుండా వైసీపీ పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేశారు. కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొంది. బీసీలకు స్వయం ఉపాధి కింద రాయితీ రుణాలు అందించేందుకు ఆరు రంగాలను ప్రాధాన్యంగా ఎంచుకుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 3,990 మంది లబ్ధిదారులకు రుణాల మంజూరు నిమిత్తం రూ.64 కోట్లు కేటాయించింది.

### రోడ్లకు మరమ్మత్తులు

వైసీపీ పాలనలో దారులన్నీ అధ్వానంగా తయారయ్యాయి. ఏ ఊరికి వెళ్లినా గుంతలే కనిపించేవి. వీటి వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని ఎందరో మరణించారు. మరెందరో క్షతగాత్రులుగా మిగిలారు. ఈ వెతల నుంచి విముక్తి కల్పించడానికి కూటమి ప్రభుత్వం గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని చేపట్టింది.

గత మూడు నుంచి గుంతలు పూడ్చే పనులకు శ్రీకారం చుట్టింది. ఇందుకుగాను తొలి విడతగా ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన వంద రోడ్ల మరమ్మతులకు రూ.12.35 కోట్లు మంజూరు చేసింది.

### పేదల భూములకు చట్టబద్ధత

వైసీపీ నాయకులు కొందరు తమతో అంటకాగిన అధికారులతో కలిసి దాదాపు 15 వేల ఎకరాలను ఫ్రీహోల్డ్‌లో పెట్టించారు. తర్వాత చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు యత్నించారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కాక వారి ఆశలు అడియాసలయ్యాయి. ఈ భూముల రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటికే క్రయవిక్రయాలపై విచారణ చేపడుతోంది.

### ప్రాజెక్టులకు మోక్షం

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల అభివఅద్ధిపై ప్రభుత్వం దఅష్టిసారించింది. ఇటీవల బడ్జెట్‌లో రూ.444.15 కోట్లు కేటాయించింది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి రూ.394 కోట్లు కేటాయించి పనుల వేగిరానికి చర్యలు తీసుకుంటోంది. గుండ్లకమ్మ జలాశయానికి పూర్వవైభవం తీసుకురావడానికి రూ.13 కోట్లు కేటాయించింది. వైసీపీ హయాంలో బిందు, తుంపర సేద్యాన్ని అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ రాయితీలతో రైతులను ప్రోత్సహిస్తోంది. కాగా పల్లెల్లో మాత్రం ఏదో ఒక స్కీం పెట్టి బటన్ నొక్కి జనం ఖాతాల్లో డబ్బులు వేసేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని పేదలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు అధికారం చేతబట్టి ఎనిమిది నెలలు అయినా సూపర్ సిక్స్ పథకాలు కొన్నింటినే అమలు చేయగలిగిందని పేర్కొంటున్నారు. అయితే చాలా మంది మాత్రం పప్పు బెల్లాలాంటి పథకాలతో ప్రయోజనం లేదని, టిడిపి అంటేనే శాశ్విత పనులు చేపట్టేదని చెబుతున్నారు. ఏది ఏమైనా జగన్ పాలనకు భిన్నంగా చంద్రబాబు పాలన సాగేనా అనే చర్చ తీవ్రంగా నడుస్తోంది. మరి రానున్న కాలంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో, ప్రజలకు ఏ విధంగా దగ్గరవుతుందో వేచి చూడాల్సిందే....!

## భూముల రీసర్వేలో లోపాలు ఉండరాదు

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

తప్పుడు సమాచారం ఇచ్చిన

నాలుగు టీమ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11) భూముల రీసర్వేలో లోపాలు ఉండరాదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె సంతనూతలపాడు మండలంలోని ఎం.వేములపాడు గ్రామంలో పర్యటించారు. (తరువాయి 4లో...)

## జగన్‌ను కలిసిన చింతలచెరువు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 11)

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి మంగళవారం కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాల పరిస్థితితో పాటు కనిగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జిగా దద్దాల నారాయణయాదవ్ కొనసాగుతున్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు ఇన్‌ఛార్జి అయినప్పటికీ తరుచూ కనిగిరి వస్తూ కనిగిరి వైసీపీలో అలజడి సృష్టిస్తున్నారు. తానే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని అంటూ బుర్రా తన అనుయాయుల వద్ద ప్రచారం చేసుకుంటున్నట్లు ప్రచారం. దీంతో జగన్‌ను ఇటీవల కలసిన దద్దాల పార్టీలో బుర్రా సృష్టిస్తున్న గందరగోళాన్ని జగన్ దృష్టికి తీసుకెళ్ళారు. అప్పటికప్పుడే స్పందించిన జగన్ మాజీ మంత్రి బొత్స, సజ్జలను (తరువాయి 4లో...)

## 14న పీసీపల్లి పంచాయతీ అక్రమాలపై విచారణ




(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఫిబ్రవరి 11)

మండల కేంద్రమైన పెదచెర్లోపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ నిధులు దుర్వినియోగమయ్యాయని, వాటి పై సమగ్ర విచారణ జరపాలంటూ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీలో పనులు చేయకుండానే కాగితాల్లో రికార్డులు సృష్టించి రూ.35 లక్షలు నిధులు స్వాహా అయ్యాయని ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. పీసీపల్లి రక్షిత మంచినీటి పథకంలో పైపు లైను మరమ్మత్తులకు రూ.18 లక్షలు ఖర్చు చేసినట్లు రికార్డులు సృష్టించి నిధులు అప్పనంగా కాజేశారని సభ్యులు ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ (తరువాయి 4లో...)

# 14న పీసీపల్లి పంచాయతీ అక్రమాలపై విచారణ

లతో కుమ్మక్కై లక్షలు కొల్లగొట్టారని సభ్యులు ఆరోపించారు. మోటార్లు బిగించినట్లు, పైపు లైన్లు వేసినట్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు, పాల కేంద్రం భవనం పనులు ప్రారంభించకుండానే రూ.2.06 లక్షలు అడ్వాన్సు కింద స్వాహా చేసినట్లు ఉపసర్పంచ్‌తో పాటు సభ్యులు ఫిర్యాదు చేశారు. పీసీపల్లి పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలలో సర్పంచ్ మరియమ్మ సమీప బంధువు పాత్ర బలంగా ఉందని సభ్యులు ఆరోపిస్తున్నారు. పంచాయతీలో జరిగిన అక్రమాల పై డివిజనల్ పంచాయతీ అధికారి ఈ నెల 14న స్థానిక సచివాలయంలో రికార్డులు పరిశీలించి అనంతరం ఎంబుక్‌లలో రికార్డు అయిన పనులను కూడా పరిశీలించి పూర్తి నివేదికను జిల్లా పంచాయతీ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు సమాచారం. కాగా సర్పంచ్ సమీప బంధువు అధికారులను ప్రలోభ పరుచుకునేందుకు పడరానిపాట్లు పడుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీకి చెందిన ఆ నాయకుడు టీడీపీ నాయకుల చుట్టూ నిస్సిగ్గుగా తిరగడం గమనార్హం.

# ప్రపంచ కప్‌ను సాధించినందుకు కలెక్టర్ అభినందనలు



ప్రపంచ నలుమూలలా వ్యాప్తిచెందేలా భారత ఖోఖో జట్టులోని 15 మందిలో ముఖ్యంగా "ప్రపంచ కప్"ను సొంతం చేసుకోవడానికి ప్రధాన కారణమైన భారత ఆణిముత్యం, ప్రకాశం ముద్దుబిడ్డ, ముండ్లమూరు మండల మారుమూల గ్రామం ఈదర నివాసి పోతిరెడ్డి శివారెడ్డిని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఘనంగా తన చాంబర్ లో సన్మానించారు. మారుమూల ప్రాంతంలో జన్మించి భారత ఆణిముత్యంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి గురువు మేకల సీతారామిరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కపురం శ్రీనివాసరెడ్డి, డిఎస్‌డిఓ రాజరాజేశ్వరి, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, ఎస్‌కె సాధిక్, మెలిక అంకమరావు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేలో లోపాలు ఉండరాదు





ఈ గ్రామంలో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. ఈ గ్రామంలో 400కు పైగా ఎకరాలను సర్వే చేశామని, విలేజ్ బౌండరీ కూడా సర్వే చేశామని, ప్రభుత్వ భూముల సర్వే 50% పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ఎంతమంది రైతులకు సంబంధించిన భూములను ఈ రోజు సర్వే చేశారు? ఎన్ని టీములు ఫీల్డ్ విజిట్లో ఉన్నాయి? అని అధికారులను అడిగారు. ఏడుగురు రైతులకు సంబంధించిన 30 ఎకరాలను సర్వే చేశామని అధికారులు చెప్పారు. దీంతో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న ద్వారా ఇద్దరు రైతులకు ఫోన్ చేయించారు. ఎన్ని రోజుల ముందుగా సర్వేకు సంబంధించిన నోటీసులు ఇచ్చారు? మీ సమక్షంలోనే భూములను సర్వే చేశారా? అని ఆర్డీవో ద్వారా ఆరా తీశారు. 5 టీములకు గాను ఒక్క టీము మాత్రమే ఫీల్డ్‌లో ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్ మిగిలిన నాలుగు టీములకు షోకాజు నోటీసులు జారీచేయాలని సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ భాషాను ఆదేశించారు. అనంతరం ఎం వేములపాడు సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. భూముల రికార్డులకు సంబంధించిన ఆన్‌లైన్ వెబ్ సైటును పరిశీలించారు. భూముల మ్యుటేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం తహసీల్దారు కార్యాలయాన్ని కూడా ఆమె తనిఖీ చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దారు ఆదిలక్ష్మి, మండల సర్వేయర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# జగన్‌ను కలిసిన చింతలచెరువు

పిలిచి బుర్రా కనిగిరి రాజకీయాల్లో జోక్యం చేసుకోవడానికి వీలు లేదని ఖరాఖండిగా వారికి చెప్పడంతో బుర్రాను కందుకూరుకే పరిమితం కావాలని ఖరాఖండిగా చెప్పినట్లు కనిగిరిలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో మంగళవారం చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పార్టీ అధినేత జగన్‌ను కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమని, కనిగిరి ప్రాంతంలో బిసి, రెడ్డి సామాజిక వర్గానికి ఒక్కో సీటు కేటాయిస్తారనే విషయాన్ని బొత్స నాయకులకు చెప్పినట్లు సమాచారం. జగన్‌ను కలిసిన విషయమై చింతలచెరువును షణ్ముఖ వెలుగు ప్రతినిధి ఫోన్‌లో ప్రశ్నించగా పార్టీ అధినేతను ప్రతి నెలా కలుస్తుంటానని, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తామన్నారు. అధినేతను జగన్‌ను మళ్ళీ సిఎం చేయడమే తమ ముందున్న కర్తవ్యమన్నారు.

# పోలీస్ పెట్రోల్ బంక్, ఒంగోలు డీఎస్పీ కార్యాలయం తనిఖీ

**నేరాల కట్టడికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి - జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)**



ఒంగోలు, కొత్తపట్నం సెంటర్ నందు గల పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తనిఖీ చేశారు. పోలీస్ పెట్రోల్ బంక్ చుట్టూ ప్రదేశాన్ని, బంక్ యొక్క నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ వాహనాలకు నిత్యం వినియోగించే డీజిల్, పెట్రోల్ నిర్వహణకు సంబంధించి అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పెట్రోల్ బంక్‌లో సి.సి.టి.వి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒంగోలు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పాత పోలీస్ క్వార్టర్స్,పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్ర పరిరక్షణ, నేర నియంత్రణ, మహిళా సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత విధులు ఉండాలని, అట్రాసిటీ కేసుల దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేసి బాధితులకు సకాలంలో పరిహారం అందేందుకు ప్రతిపాదనలు పంపాలని, బాలికలు, మహిళలు, యువకులు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి, అదృశ్యమైన వారి జాడ తెలుసుకోవాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, చీమకుర్తి సిఐ సుబ్బారావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.







# కరాటేలో సత్తా చాటిన వాసవి విద్యానికేతన్ విద్యార్థులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 11)**

మార్కాపురం వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ఈ నెల 9వ తారీకున విజయవాడ లో జరిగినటువంటి 22వ ఆంధ్ర ప్రదేశ్ కరాటే ఛాంపియన్షిప్ 2024-25 పోటీలలో 2వ తరగతి చదువుచున్న సాహిత్య వెండి మరియు కాంస్య పథకాలను కైవసం చేసుకుంది. అలాగే 8వ తరగతి చదువుచున్న నిఖిల హరి కాంస్య' పథకం సాధించింది. కేవలం చదువు పట్లనే కాకుండా ఇటువంటి శారీరక దృఢత్వాన్ని పెంచే మరియు డిఫెన్స్ ఆక్టివిటీస్ అయిన కరాటే ఎంచుకుని పథకాలను సాధించిన విద్యార్థినులను డైరెక్టర్, ప్రిన్సిపల్ కె రంగయ్య, రంజిత్ కుమార్ లు ప్రశంసలు అందించారు. మిగతా విద్యార్థినీ, విద్యార్థులకు కూడా విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలతో పాటు సామర్థ్యాలను కూడా కలిగి ఉండాలని సూచించారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**మిస్సింగ్ కేసుల్లో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతికను ఉపయోగించి ట్రేస్ చెయ్యాలి**

**పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి**

**ప్రజలకు మెరుగైన సేవలందించాలి**

**నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీస్ స్టేషన్‌ల తనిఖీలో ఎస్పీ**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)**






సాధారణ తనిఖీల్లో భాగంగా ఒంగోలు రూరల్ సర్కిల్‌లోని నాగులుప్పలపాడు మరియు మద్దిపాడు పోలీస్ స్టేషన్ లను మంగళవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తనిఖీ చేసారు. ముందుగా స్టేషన్ ఆవరణాన్ని మరియు పోలీస్ క్వార్టర్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ లోని వివిధ రూములను, వుమన్ హెల్ప్ డెస్క్, వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను పరిశీలించారు. యన్‌జి పాడు, మద్దిపాడు పోలీసు స్టేషన్లకు సంబంధించిన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్ ను మరియు పలు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ దశలో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, కేసుల్లో పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం చేసారు. పోలీసు స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, 174 సిఆర్‌పిసి కేసులు, మిస్సింగ్ కేసులు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాత నేరస్థులు, వారి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, స్టేషన్ పరిధిలో ఏదైనా అనుకోని ఘటనలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిస్సింగ్ కేసులోని బంధువులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని, మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి, అదృశ్యమైన వారి ఆచూకీ కనుగొనడంలో అధునాతన విధానాలు అనుసరించాలని, మిస్సింగ్ కేసులలో ఎంత వేగంగా విచారణ జరిపితే అంత తొందరగా ట్రేస్ చెయ్యగలమని, కావున మిస్సింగ్ కేసులలో అలసత్వం వహించవద్దని అధికారులను హెచ్చరించారు. ముందుగా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నాగులుప్పలపాడులోని పోలీస్ శాఖకు చెందిన 2.14 సెంట్ల స్థలమును పరిశీలించారు. స్థలానికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి రెవెన్యూ శాఖ సహాయంతో హద్దులు ఏర్పరచాలని, ముళ్ళ చెట్లు తొలగించి స్థలం చుట్టూ కంచె వేయాలని, పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ కొరకు ఆ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్స్ కు మరియు ఇతర వాణిజ్య అవసరాలకు ఏ విధంగా ఉపయోగపడిందో అధికారులతో చర్చించారు. ఆ స్థలం ఎటువంటి ఆక్రమణకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలోనూ సీసీ, డ్రోన్ కెమెరాల ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్క కానిస్టేబుల్ గ్రామ ప్రజలను మరియు వ్యాపారవేత్తలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను నెలకొల్పడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పోలీసు స్టేషన్లలోని సిబ్బందితో మాట్లాడుతూ వారి పని తీరు, వారు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు, అక్కడ ఏటువంటి పరిస్థితులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ఏదైనా సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. భద్రతా దృష్ట్యా సిబ్బంది అందరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆదేశించారు. మార్గమధ్యంలో హెచ్ నిడమనూరు జడ్పీ హై స్కూల్ విద్యార్థులతో జిల్లా ఎస్పీ కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకొని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, నాగులుప్పలపాడు ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది ఉన్నారు.







# రాష్ట్ర జిసిజిటిఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)**

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర జిసిజిటిఏ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం కళాశాల బృందం వారిని ఘనంగా సత్కరించింది. డాక్టర్ డి కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ సభ ఐక్యూఏసి సంచాలకులు కుసుమకుమారి, పి యామిని అమ్మాజీ స్వాగతంతో ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కళ్యాణి, డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి కృషిని ప్రశంసిస్తూ, కళాశాలకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం స్టాఫ్ క్లబ్ తరఫున డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి కి ఘన సన్మానం నిర్వహించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో మన్నె శ్రీనివాసులు, డాక్టర్ పి ఇందిరా, డాక్టర్ మంజుల భారతి, డాక్టర్ ఏవి రాజలక్ష్మి, జె యాన్, సురేష్ కుమార్, తదితర అధ్యాపక బృందం పాల్గొని, అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల కేరింతలతో సందడిగా సాగిన కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 11)

నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల యాన్యువల్ డే వేడుకలు కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డివిద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్ వి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు చేసిన డాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివిఉన్నత లక్ష్యాలను చేరుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు. రాబోయే రోజుల్లోడిగ్రీ ఇంటర్మీడియట్పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికిగోల్డ్ మెడల్ అందిస్తామని తెలియజేశారు. ఆదిశగా విద్యార్థులు అంకితభావంతో చదివిపరీక్షల్లో మంచి మార్కులు సాధించే దిశగా కష్టపడాలన్నారు. తమ కళాశాల విద్యార్థులుఉన్నత స్థాయిలో స్థిరపడి తిరిగి తమ కళాశాల వేడుకలకు అతిథులుగా రావాలని, ఇది తన ఆకాంక్ష అని తెలిపారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 26 ఏళ్ల కిందటతన గురువు కృష్ణారెడ్డితో కలిసి కృష్ణ చైతన్య విద్యా సంస్థలను ఏర్పాటు చేశామని తెలిపారు. 140 మంది విద్యార్థులతోకృష్ణ చైతన్య కళాశాలను ఏర్పాటు చేశామనినేడు కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో సుమారు 17 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ కళాశాలలో చదువుకున్న వారి పిల్లలు నేడుతమ కళాశాలల్లో విద్య ను అభ్యసించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రస్థాయిలోతమ సంస్థ ఖ్యాతిని ఇనుమడింప చేయడం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చే విషయం అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొనివారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకునిలక్ష సాధన దిశగా అడుగులు వేసి, విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఏఓ హరి, చిరంజీవి సుధారాణి, అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.









## వెయిట్ లిఫ్టర్ నీలం రాజును సన్మానించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 11)

ఉత్తరాఖండ్లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో భాగంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మాచర్ల హనుమాన్ వ్యాయామశాల స్టూడెంట్ కోమెరా నీలం రాజు, ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా వెయిట్ లిఫ్టర్ నీలం రాజు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శివకేశవ యాదవ్, ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో పల్నాడు ప్రాంత క్రీడాకారులకు అండగా ఉంటామన్నారు. మరిన్ని మెడల్స్ సాధించి మన పల్నాడు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత జూలకంటి అక్కిరెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, హనుమాన్ జిమ్ కోచ్ ఆది విష్ణు యాదవ్, కోమెరా శ్రీనివాసరావు, అనంత రాములు, వెయిట్ లిఫ్టర్ మంజుల అశోక్, మల్లికార్జునరావు, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు ప్రజాదర్బార్ సమస్యకు పరిష్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 11)

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గత శనివారం మార్కాపురం పట్టణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పడమటిపాలెం, మసీద్ తోటలో ఇనుప స్థంబాలను మార్చి సిమెంట్ స్తంబాలు వేసి లోవోల్టేజి సమస్యను తీర్చాలని ఆ ప్రాంత వాసులు విన్నవించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆ పనులను చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మంగళవారం విద్యుత్ శాఖ ఏఈ, లైన్ మెన్ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. 10 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఆ ప్రాంత వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, బూత్ కన్వీనర్ షేక్ బుజ్జి, మసీద్ తోట కన్వీనర్ షేక్ అల్లాబకాష్, షేక్ జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా కాలే మధు కుమారి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 11)

స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం పొదుపు సంఘాల లీడర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని డ్రాక్రా గ్రూపు సంఘాల లీడర్లు మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా కాలే మధు కుమారుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మధు కుమారి మాట్లాడుతూ నన్ను మండల మహిళా సమైక్య అధ్యక్షాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మిక్కిలి సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు, పార్టీలకు అతితమగా సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, సీసీలు మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి నాకు మండల మహిళ సమైక్య అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను అభినందనలు తెలియజేస్తున్నాను అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నిపాడు గ్రామానికి చెందిన కాలే నరేంద్ర, తిరుపాలు, అనుమోలు సుధాకర్, మాధవరావు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం

### బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

బాపట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 8 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి ఏం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. బాపట్ల మండలం కుక్కలవారి పాలెం గ్రామానికి చెందిన మారిన రిత్విక్ కార్తికేయరెడ్డి రూ.3,32,996, బాపట్ల మండలం అడవి గ్రామానికి చెందిన గారికి పేసికం గ్రీష్మంత్ రూ.3,01,490, బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన గరికపాటి సత్యనారాయణ రూ.37,292, కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామానికి చెందిన టి సత్యవతి రూ.1,49,040, పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన ఆయిషా ఫిరోజ్ రూ.6,11,121, పిట్టలవానిపాలెం మండలం గౌడ పాలెం గ్రామానికి చెందిన ఉప్పల వాణి రూ.20,000 అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకల దాడి దోషులను వెనువెంటనే శిక్షించాలి

### శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 11)

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సభ్యులు అన్నారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడి తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆలయ అర్చకులు భగవంతుని సేవలో సమాజ శ్రేయస్సు కోసం నిత్యం తాపిస్తూ ఉంటారు. అలాంటి పవిత్రమైన సేవను నిర్వర్తించే అర్చకులపై దాడి జరగడం సిగ్గుచేటు, శోచనీయమన్నారు. ధార్మిక సంప్రదాయాలపై జరిగిన దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు. బ్రాహ్మణ సమాజానికి, హిందూ ధర్మానికి, ఆలయ సంప్రదాయాలకు ఇది అగౌరవకరమైన ఘటన. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న దుర్మార్గులకు కఠినమైన శిక్షలు విధించి ఇలాంటి సంఘటనలు మరెక్కడా భవిష్యత్తులో జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్నిమేము డిమాండ్ చేస్తూన్నము. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. సంబంధిత అధికారులు దీనిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కడు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతులకు 11 అంకెల విశిష్ట సంఖ్య



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 11)

రైతులకు ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రాయితీ పథకాలు సేవలు ఇకపై ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే వర్తింపజేస్తారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలం ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితులు పొందాలంటే 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. రైతులు 11 అంకెల విశిష్ట నమోదు సంఖ్యను పూర్తి చేసుకుంటే వారికి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, ఐపిపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మ సేద్యం పై రాయితీ, రుణాలు, పెట్టుబడి సాయం రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. నమోదు చేసుకునే విధానం ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్, భూమి రికార్డులు వివరములు(పట్టాదారి పాసు బుక్ ) ఉంటే నమోదు చేసుకోవచ్చు. ప్రతి ఒక్క రైతు 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి పూర్ణచంద్రరావు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు సంస్థల విలీన సభను జయప్రదం చేయండి

షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)



అందరికీ విద్యా ఉద్యోగ అవకాశాల కోసం, అందరికీ సమానమైన విద్య కావాలని గత 50 సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు చిన్న, చిన్న కారణాలతో 2013లో రెండుగా చెలిపోయి, కొంత నష్టాన్ని చవిచూసిందని, గత రెండు సంవత్సరాలుగా రెండు సంస్థలు చర్చించుకుని, ఫిబ్రవరి 14న నెల్లూరు నగరంలో ఏకం కాబోతున్నాయని, ఈ విలీన సభను జయప్రదం చేయాలని, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఒంగోలు నగరంలోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వద్ద విలీనా సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా ప్రైవేటీకరణ, విద్యా కాషాయి కరణ ముమ్మరం చేసిందన్నారు. జాతీయ విద్యా విధానం లో భాగంగా యూజీసీని సవరిస్తూ రాష్ట్రాల ఫెడరల్ హక్కులను దెబ్బతీసే విధంగా చర్యలు తీసుకుందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ, నిరుద్యోగులకు మొండి చేయి చూపినారన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్లో విద్య రంగానికి కేవలం నాలుగు శాతం మాత్రమే నిధులు విడుదల చేయటం దుర్మార్గమన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు.. తల్లికి వందనం పథకాన్ని ఇంకా అమలు చేయలేదన్నారు. 50,000 టీచర్ పోస్ట్ ల తోటి మెగా డీఎస్సీ ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 3000 కోట్ల ఫీజు బకాయిలను తక్షణ విడుదల చేయాలన్నారు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి తక్షణమే వంద కోట్లు రూపాయలు నిధులు విడుదల చేయాలన్నారు, ట్రిబుల్ ఐటీకి బడ్జెట్లో నిధులు కేటాయించి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్యాం, జిల్లా నాయకులు సతీష్, యూనివర్సిటీ విద్యార్థులు లక్కీ, మధు, గణేష్, నాగార్జున, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

## వీరేపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 11)

మండల పరిధిలోని వీరేపల్లి గ్రామంలో మంగళవారం బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11అడ్స్ ఉంది అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార తరహాలో అందించనుంది. కావున రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలు వద్దకు ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబరు, పొలం పాస్ పుస్తకం తీసుకొని వెళ్లవలసినదిగా తెలియజేశారు. విశిష్ట సంఖ్య నమోదు చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలకు అర్హత లభిస్తుందన్నారు. పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంటల రుణాలపై వడ్డీ, రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మ సేద్యం పై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.





# జూలై చివరి నాటికి
# అన్నవరప్పాడు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి

**ఇల్లు కోల్పోతున్న వారికి రెండు సెంట్ల భూమితో పాటు, ఇంటిని నిర్మించి ఇస్తాం**

**అన్నవరప్పాడు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)**

అన్నవరప్పాడు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని జులై చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని అన్నవరప్పాడు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా దామచర్ల రైల్వే ఇంజనీర్ శ్రీనివాసు ను పనులు జరుగుతున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. మ్యాప్ ద్వారా పండ్ల వివరాలు కనుక్కున్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఎంతోకాలంగా అన్నవరప్పాడు ప్రజల కల సహకారం అవుతుందన్నారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా ఇల్లు కోల్పోతున్న 5 ఇళ్లవారికి రెండు సెంట్లు భూమితో పాటుగా, రైల్వే కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. 2016-17 సమయంలో అన్నవరప్పాడు, కరవది, సూరారెడ్డిపాలెం, టంగుటూరుల వద్ద 100% రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి ఎస్టిమేషన్ తయారు చేయడంతో పాటుగా, డిజైన్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు నిలిచిపోయాయన్నారు. తిరిగి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. జులై చివరి నాటికి అన్నవరప్పాడు 100% పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇల్లు కోల్పోతున్న బాధితులు, రెండు సెంట్లు భూమి, ఇంటి నిర్మాణం పై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దామచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు నగర్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.







## 10 మంది
## పేకాటరాయుళ్ల అరెస్ట్

**రూ.93,700 నగదు స్వాధీనం**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)**

టంగుటూరు మండల పరిధిలోని కొణిజేడు గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఎస్ఐ నాగమల్లేశ్వరరావు సోమవారం అర్ధరాత్రి తమ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో పది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 93,700, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట కోడి పందెం నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలా పాల్పడిన వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, గృహ సముదాయాల్లో బిగించుకోవాలని పోలీస్ శాఖ తరపున ఆయన కోరారు. ఈ దాడుల్లో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)**

ఉమ్మడి గుంటూరు,కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈ రోజు బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం 32వ వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,మందపాటి ఆంధ్రేయ,బిజెపి బాల నారాయణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 11)**

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు అయ్యింది. ఈ సందర్భంగా మంగళవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని మార్కెట్ యార్డ్ స్థలాన్ని పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు.





## పండిట్ దీన్ దయాల్ కు ఘన నివాళులు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 11)**

స్టోన్ హౌస్పేట పదవ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కలిసి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు పాల్గొని, ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు దేశానికి ఇచ్చిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతం ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, గరీబుల అభ్యున్నతి కోసం ఆయన పోరాటం చేసిన విధానాలను గుర్తుచేశారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ఆలోచనలే నేటి భారతీయ జనతా పార్టీకి మార్గదర్శకం, సామాజిక సమత్వం, ఆర్థిక స్వావలంబన, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత నేటికీ ప్రాసంగికతను కోల్పోలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భాజపా ప్రభుత్వం ఈ విధానాలను ముందుకు తీసుకెళ్తోంది అని అన్నారు. అలాగే నేటి యువత దీన్‌దయాళ్ ఆశయాలను స్వీకరించి, సమాజానికి సేవ చేయాలని, దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి ఈ మహానుభావుడి సేవలను గుర్తు చేసుకోవాలని, సేవా కార్యక్రమాల ద్వారా ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస్, తన్నీరు వెంకట సుబ్బారావు, హరికృష్ణ, నరేష్, గాధంశెట్టి సురేష్, పొట్టి శివ, సుబ్బారావు పాల్గొని దీన్ దయాల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. స్థానికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కోల్డ్ స్టోరేజ్ వారు పొగాకు రైతుల బేల్స్‌ను స్టోరేజ్ కి అనుమతి ఇవ్వాలి

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 11)**

పొగాకు బోర్డు పరిధిలో పొగాకు రైతులకు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలకు పొగాకు రైతులు బేల్స్ కోల్డ్ స్టోరేజ్ లో పెట్టుకోవటానికి ముందు రోజు బోర్డు వారి వద్దకు వచ్చి కోల్డ్ స్టోరేజ్ లో పెట్టుకోవడానికి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని బోర్డు కార్యనిర్వహణ అధికారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే పొగాకు బేల్స్ ను కోల్డ్ స్టోరేజ్ నుండి బయటకు తీసేటప్పుడు కూడా తప్పనిసరిగా బోర్డు వారి దగ్గరకు వచ్చి అనుమతులు తీసుకోవాలని, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం కూడా పొగాకు రైతులు దగ్గర ట్రాన్సిట్ నోటును చూసి బెల్లును స్టోరేజ్ కి అనుమతి ఇవ్వాలని అలా చేయని యెడల వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుల కుటుంబానికి
# అండగా ఉంటాం

**మంత్రి గొట్టిపాటి**

**పొలాల్లోకి వెళ్లేప్పుడు అప్రమత్తంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి**

**ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల సమాచారం ఇవ్వాలంటూ సూచన**

**ప్రమాదాలు జరగకుండా విద్యుత్ స్తంభాలకు, తీగలకు మరమత్తులు చేయాలని ఆదేశం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 11)**

విద్యుదాఘాతంతో కడప జిల్లా బి కొండూరు మండలం గుంతపల్లి గ్రామంలో మరణించిన తల్లీ కుమారులు గురమ్మ, జయసుబ్బారెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పొలానికి నీళ్లు పెడుతుండగా ప్రమాదకర విద్యుత్ తీగలు తగిలి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృత్యువాత పడటం అత్యంత బాధాకరమన్నారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి



వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి మృతుల కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పొలాల్లోకి వెళ్లేప్పుడు రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ప్రమాదకరంగా అతి తక్కువ ఎత్తులో, నేలకు వేలాడుతున్న కరెంట్ తీగలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ తీగలకు, స్తంభాలకు వెంటనే మరమత్తులు చేసి వాటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుదాఘాతం ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే వేసవిలో రైతులు మరింత ఎక్కువగా వ్యవసాయ మోటార్లను వినియోగిస్తారని, ఇటువంటి సమయంలో ఎటువంటి దుర్ఘటనలూ జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

## జిల్లాలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలను తనిఖీ చేసిన జిల్లా పోలీస్ అధికారులు

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోం**

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)**

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ జిల్లాలో నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ లను గత రాత్రి జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. రికార్డులను పరిశీలించి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బస చేస్తున్న వారి సమాచారం తెలుసుకోవడం జరిగిందన్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైన ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హోటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్స్‌లలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందు పరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే వెంటనే స్థానికి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్న అట్టి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యం పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అసాంఘిక కార్యాలపాలను, నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరురుతున్నా, జరిగే అవకాశం వున్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.





# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఫిబ్రవరి 11)

నాయుడుపేట డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలురు పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరమునకు గాను 4వ తరగతి, 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరుటకు ఆన్లైన్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ దాదా పీర్ తెలియజేశారు. దీనికి చివరి 6.3.2025 ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగలరని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, ఏదైనా సమాచారం కొరకు నాయుడుపేట గురుకుల బాలుర ప్రిన్సిపాల్9704550098, 6281042982 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## మంత్రి చొరవతో మణికేశ్వరం గ్రామంలో ప్రత్యేక ఆధార్ శిబిరం





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 11)

అద్దంకి నియోజకవర్గం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారి ప్రత్యేక చొరవతో మణికేశ్వరం గ్రామంలో మంగళవారం ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా అన్నారు. అద్దంకి మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల పరిధిలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యను దృష్టికి తీసుకు వెళ్ళిన ఒకసారి కూడా ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయలేదని, దీంతో గ్రామస్తులు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు కొత్త కార్డులు, సవరణలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి మణికేశ్వరం గ్రామ తెదేపా నేతలు సమస్యను తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం మణికేశ్వరం గ్రామంలో ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసారు. దీంతో గ్రామస్తులు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మీరావలి, బుల్లియ్య, రఫీ, మేకల ఆదినారాయణ, మౌలాలి, మాధ్యూస్, బల రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, వి ఆర్వో ధారవి, వెల్ఫేర్ అసిస్టెంట్ అంకారావు, సచివాలయ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించిన బాపట్ల మున్సిపల్ కమిషనర్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 110

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును ఆయన సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా ఫిబ్రవరి నెలకు సంబంధించి అంశమైన తడి చెత్త,పొడిచెత్త,హానికర వ్యర్థాలను వేరు చేయడం తదితర అంశాలను ప్రభుత్వం ఈ మాస కార్యక్రమాలుగా రూపొందించింది. ప్రజలు ప్రతిరోజు కూడాను పారిశుధ్య కార్మికులకు అందించే చెత్తను తడి చెత్త, పొడి చెత్త,హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తదుపరి మాత్రమే అందించాలని కాలనీ ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ మూడింటిని అందించే దానికి సౌలభ్యంగా పురపాలక సంఘం నుండి ఆయన బిన్స్‌ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ద్వారా ఆదర్శ వార్డుగా వివేకానంద కాలనీను ఎంపిక చేశామన్నారు. అనంతరం అక్కడ వున్న ప్రజలతో మాట్లాడుతూ హోమ్ కంపోస్ట్ విధానం ఇతర పారిశుధ్య అంశాలను గూర్చి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక కార్యక్రమం నందు అసిస్టెంట్ ఇంజనీర్ జి ప్రసాద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు సి హెచ్ కరుణ, డి శ్రీనివాసరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, మెప్మా సిఎంఎం నర్రా సుబ్రహ్మణ్యం, వివేకానంద కాలనీ సొసైటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# మాదిగ మాన్యం ఆక్రమించిన రెడ్ల ముఠాను అరెస్టు చేయాలి

### - మాదిగ వారసులకు భూమి స్వాధీనం చేయాలి -కలెక్టరేట్ వద్ద ఆందోళన నీలం డిమాండ్

### - డిఆర్ఓ కి ఫిర్యాదు - ఆర్డీవో విచారణకు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, ఫిబ్రవరి 11)

సంతనూతలపాడులో మాదిగ మాన్యం కొనుక్కున్నామని భూ ఆక్రమణకు పాల్పడిన వైసీపీ రెడ్ల ముఠాను అరెస్టు చేయాలని మాదిగ మాన్యం బొమ్మల చెంచయ్య వారసులకి స్వాధీనం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద మాదిగ మాన్యం భూమి వారసులతో కలిసి ఆందోళన చేశారు మండల కేంద్రమైన సంతనూతలపాడు లో సర్వేనెంబర్ 306లో 19.15 సెంట్ల మాదిగమన్యం కాస్త కాలక్రమంలో ఒకటిన్నర ఎకరాగా మిగిలింది బొమ్మల చెంచయ్య మనుమలు ఐదుగురికి ఒక ఎకరా 58 సెంట్లు భూమి ఉంది అయితే ఈ భూమిపై హక్కులేనిచెంచయ్య తమ్ముడైన నాగయ్య అమ్మడని దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఈ ఒక ఎకరా 58 సెంట్లు కాల్ చేయటానికి దుంప సంగ్రామరెడ్డి, రవీంద్ర రెడ్డి, కోటిరెడ్డి కుట్ర చేశారు చాలావరకు భూమిని కాజె చేశారు నాలుగేళ్ల క్రితం జిల్లా కలెక్టర్ కి రెడ్ల భూ ఆక్రమణ పై ఫిర్యాదు చేశామన్నారు అప్పటి ఎమ్మార్వో రామానాయుడు అంతకుముందు తహసిల్దార్లు కూడా భూ ఆక్రమణ దారులకే సపోర్టు చేశారు మాదిగల మాన్యంలోకి హక్కు దారులను పోనీయకుండా వారసులను పోలీసులచే అడ్డుకున్నారు ఇప్పటికీ ఈసీ లో బొమ్మల చెంచయ్య పేరు మాత్రమే ఉంది సర్వే జరిపి స్వాధీనం చేయాలని అనేకసార్లు ఫిర్యాదు చేసిన రకరకాల కారణాలతో స్పందించలేదు సమాచార చట్టం పెట్టినా కూడా రెండున్నర సంవత్సరము నుండి ఇవ్వలేదు అప్పిలేట్ అధికారి ఒంగోలు ఆర్డీవో కూడా ఇవ్వలేదు ఈ క్రమంలో సోమవారం రాత్రి మాదిగల మాన్యం భూముల్లో దుంప రవీంద్రరెడ్డి సంగ్రామరెడ్డి మరికొందరు %ూ్రా39+%8472 నెంబరు గల జెసిబి తో మాదిగ మాన్యంలోకి అక్రమంగా ప్రవేశించి వీరు ఏసుకున్న జొన్న పంటను దున్ని ఆర్థిక నష్టం కలిగించారు మా పొలంలోకి మీరెందుకు వస్తారంటే చెప్పులు కుట్టుకునే మాదిగోల్లకు భూములు ఎందుకురా అంటూ సంగ్రామరెడ్డి రవీంద్ర రెడ్డి మరికొందరు మాదిగలను బహిరంగంగా అవమానించారు మహిళలను కూడా బహిరంగంగా కులం పేరుతో తిట్టి బెదిరించారు అంతట ఈ ఘటనపై సంతనూతలపాడు తహసిల్దార్ ఆదిలక్ష్మికి ఫిర్యాదు చేశామన్నారు ఈరోజు మాదిగ మాన్యం భూముల ఆక్రమణపై కలెక్టరేట్ వద్ద ఆందోళన చేసి డిఆర్ఓ ఓబులేసును కలిసి ఫిర్యాదు చేశామన్నారు ఒంగోలు ఆర్డీవో విచారణ జరిపి వెంటనే రిపోర్టు ఇవ్వాలని డిఆర్ఓ ఆర్డీవోని ఆదేశించారు భూమికి సంబంధించిన డాక్యుమెంట్లన్నీ డిఆర్ఓకి చూపించి వివరించారు డిఆర్ఓ ను కలిసిన వారిలో మాదిగ మాన్యం వారసులు బొమ్మల దేవ సహాయం బొమ్మల యాకోబు బొమ్మల ఏలియా బొమ్మల చెంచయ్య తదితరులున్నారు వారితోపాటు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి ఉన్నారు






# యాంటీ ర్యాగింగ్ పై ఫుడ్ సైన్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు

### - బాపట్ల పట్టణ సీఐ రాంబాబు

### - ర్యాగింగ్ తో జీవితాలను నాశనం చేసుకోవద్దు - ఎస్ఐ విజయ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో పట్టణ సీఐ రాంబాబు, ఎస్సై విజయ్ కుమార్ ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ అఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బాపట్ల కళాశాలలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. ప్రతి ఒక్కరు ర్యాగింగ్ కు దూరంగా ఉండి అందరు స్నేహపూరితమైన వాతావరణాన్ని కలిగి ఉండాలని అన్నారు. ర్యాగింగ్ కారణంగా కొంత మంది విద్యార్థులు కాలేజీలకు దూరం అవుతున్నారని అన్నారు. ర్యాగింగ్ వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ర్యాగింగ్ ను అరికట్టేందుకు పోలీసు శాఖ వైపు నుంచి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ర్యాగింగ్ ట్రాప్‌లో ఎవరూ పడవద్దని హెచ్చరించారు. ర్యాగింగ్ పెద్ద సమస్యగా మారిందని, ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశయాలను మీరు నెరవేర్చే దిశగా ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకుని నడపాలని సూచించారు.బాపట్ల పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. ర్యాగింగ్ కు పాల్పడి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ యమ్ సర్దార్ బేగ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ కుమారి, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



## 19 కేసుల మద్యం పట్టివేత ఇద్దరు అరెస్టు, బొలేరో వాహనం సీజ్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 11)

ఏపికి సంబంధించిన వివిధ రకాల 19 కేసులు (838) మద్యం సీసాలను పొదిలి ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ సిఐ అరుణ కుమారి తెలిపారు. వివరాల్లోకి వెళితే మంగళవారం రాత్రి పక్కా సమాచారంతో కొనకనమిట్ల మండల కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఓ బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న వివిధ రకాల మద్యం సీసాలను గుర్తించినట్లు తెలిపారు. వెంటనే సదరు 838 మద్యం సీసాలను వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటితో పాటు వాహన డ్రైవర్‌ను అరెస్టు చేసి అక్రమ తరలింపుకు వినియోగించిన బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అదే విధంగా మరో కేసులో మరొక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ దాడిలో స్థానిక ఎక్సైజ్‌శాఖ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.





# రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే రైతు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

### ఏ ఓ వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 11)

మండలంలోని తంగెళ్ల, అయ్యప్పరాజు పాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ(డిజిటలైజేషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో రైతులకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను(ఫార్మర్ రిజిస్ట్రీ) ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని, కావున ప్రతి ఒక్క రైతు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ రైతు విశిష్ట సంఖ్య నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. సొంత భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ రైతు విశిష్ట సంఖ్య నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రైతు విశిష్ట సంఖ్య కలిగియున్న ప్రతి ఒక్క రైతుకు రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలైన పీఎం కిసాన్%-%అన్నదాత సుఖీభవ పథకం, ఎరువుల రాయితీలు, విత్తనాల రాయితీలు, పంటల బీమా అమలు, పంటలకు కనీసం మద్దతు ధర, పంట రుణాలు, సున్నా వడ్డీ పంట ఋణ పథకం మరియు వివిధ రకాల వ్యవసాయ మరియు అనుబంధ రంగాల శాఖల సేవలు అమలుకు ఈ రైతు విశిష్ట సంఖ్య(ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరి అని తెలియజేశారు. ఈ రైతు విశిష్ట సంఖ్య(ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదుకు రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాల వద్ద నున్న గ్రామ వ్యవసాయ సహాయకులచే మీ పట్టాదారుని పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ తీసుకుని వెళ్ళి రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) ను పొందాలని తెలియజేశారు. అనంతరం క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు యశ్వంత్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.









# గిరిజనులకు ఆధార్‌కార్డులివ్వాలంటూ ఆందోళన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ఒంగోలు నగరంలో గిరిజనులకు ఆధార్ కార్డులు ఇవ్వాలని సిపిఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా గిరిజన కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. కార్యక్రమం ఉద్దేశించి నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 73 సంవత్సరాలు దాటినను ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా వారి జీవనశైలి ఉన్నదని నగరంలో గిరిజనులకు ఆధార్ కార్డు లేకపోవడం బాధాకరమని ఎలాంటి పథకాలు రావని గిరిజన సంక్షేమ శాఖ గిరిజన ఖాలనీలు గుర్తించి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఆధార్ కార్డు వంటివిఇప్పించాలని, జీవనోపాధి లేక యానాది కులస్తులు హాస్పిటల్స్‌లో, ప్రైవేట్ స్కూళ్లలో స్కావెంజర్స్ గా పని చేస్తున్నారన్నారు. వారి కులవృత్తుల ప్రకారం ఉపాధి చేకూర్చాలని కోరారు. వారి కులవృత్తుల ఆధారంగా వారి జీవనోపాధి మెరుగుపడేలా తగు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారిని కోరారు. సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మానాయక్, ఎస్టీ కార్పొరేషన్ వరలక్ష్మి ఇరువురు మాట్లాడుతూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తదుపరి గిరిజనులతో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వీరారెడ్డి, వంద మంది గిరిజనులు పాల్గొన్నారు





## 16న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వివాహ పరిచయ వేదిక కార్యవర్గ సమావేశం

### ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 11)

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య తిరుపతి బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో తేదీ 16 ఆదివారం 9 గంటల నుంచి స్థానిక వైఖానస కళ్యాణ మండపం బైరాగిపట్టడ తిరుపతినందు వైభవంగా బ్రాహ్మణ రాష్ట్రస్థాయి వధూవరుల వివాహ పరిచయ వేదిక జరుగుతుందని భోజనానంతరం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుందని రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలియజేశారు. కావున రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణ బంధువులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ కుటుంబంలో ఉన్న వధూవరుల వివరాలను వేదిక వద్ద సమర్పించి మీ కుటుంబాలలో వివాహములు జరుగునట్లు వినియోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము. మధ్యాహ్నభోజనానంతరం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యవర్గ సభ్యులు అందరూ పై కార్యవర్గ సమావేశమునకు హాజరై కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 11)

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించినతిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగానికి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో నలుగురు నెయ్యి సరఫరాదారులను సీబీఐ సిట్ టీమ్ అదుపులోకి తీసుకుంది. తమిళనాడుకు చెందిన ఏ ఆర్ డైరీ ఎండీ రాజశేఖరన్‌తో పాటు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మూడు డైరీ కంపెనీల నిర్వాహకులను సిట్ అదుపులోకి తీసుకుంది. ఉత్తరప్రదేశ్ కు చెందిన విపిన్ గుప్తా, పోమిల్ జైన్, అపూర్వ చావ్డా సిట్ అదుపులో ఉన్నారు. ఈ నలుగురిని నేడు తిరుపతి కోర్డులో హాజరు పరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సిట్ సభ్యుడు, సిబిఐ జాయింట్ డైరెక్టర్ విరేష్ ప్రభు తిరుపతిలో మకాం వేసి కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు వేగవంతం చేశారు. గత మూడు రోజులుగా పలువురు నిందితులను ప్రశ్నిస్తున్నారు. అయితే సిట్ విచారణకు సహకరించకపోవడంతో పాటు కల్తీ నెయ్యి వ్యవహారంలో వీరి ప్రమేయమున్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నందున ఈ నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. టీటీడీతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు నెయ్యి సరఫరాలో ఏఆర్ డైరీ పలు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ నిర్ధారించినట్లు తెలుస్తోంది. ఉత్తరాదికి చెందిన పలు డైరీ సంస్థల నుంచి ఏఆర్ డైరీ నెయ్యి కొనుగోలు చేసి టీటీడీకి సరఫరా చేసింది. ఏఆర్ డైరీతో పాటు ఆ సంస్థకు నెయ్యి సరఫరా చేసిన ఉత్తరాది డైరీ కంపెనీలకు చెందిన నిర్వాహకులను సిట్ ప్రశ్నిస్తోంది.

## పోస్టల్ సేవలను ప్రజలు వినియోగించుకోండి

### మార్కాపురం పోస్టల్ సూపర్డెంట్

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఫిబ్రవరి 11)

మండలంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ నందు మంగళవారం పోస్టల్ పథకాలు సేవల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మార్కాపురం పోస్టల్ సూపర్డెంట్ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం ప్రజలకు పోస్టుల సేవల గురించి వాటి వల్ల ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వివరించాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ను మరియు డాక్ సేవకులను ఆదేశించారు. అనంతరం పోస్ట్




ఆఫీస్‌లో ప్రజలకు మన వద్ద ఉన్న సేవల గురించి ఆర్పిఎల్ఐ, ఎస్బిఐ, ఆర్డి, ఎస్ఎస్ఏ, పిఎల్ తదితర సేవలను ప్రజలకు వివరించి వారిని భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. బ్రాంచ్ ఆఫీసులకు నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఏ ఎస్ పి దినకర్ కుమార్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ నందు మీకు ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెయిన్ ఓవర్స్ రామారావు, షేక్ రసూల్, సబ్ పోస్ట్ మాస్టర్ రవీంద్ర కుమార్, టి మాల్యాద్రిరెడ్డి, మాలకొండయ్య పోర్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన వసతులతో, సరసమైన ధరలతో శ్రీ సాయి గ్రాండ్ లాడ్జ్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 11)

అధునాతన వసతులతో, సరసమైన ధరలతో ప్రజలకు అందుబాటులో శ్రీ సాయి గ్రాండ్ లాడ్జ్ ఏర్పాటు చేయడం జరిగిందని లాడ్జి ప్రొప్రైటర్ ఎం మహేంద్ర తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన లాడ్జిని బంధు వర్గముల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. తమ లాడ్జి లో ప్రజలకు అనుకూలంగా అన్ని వసతులతో 11 రూములు ఏసి, నాన్ ఏసిఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాన్ ఎసి 1200 రూపాయలు, ఏసీ 1800 రూపాయలు తో రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉండడంతో ఆర్టీసీ లో దిగివచ్చే ప్రయాణికులు ఈ లాడ్జిని ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. 24 గంటలు అందుబాటులో రూమ్ బాయిలు ఉంటారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహేంద్ర మిత్రబృందం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయురాలికి గౌరవ డాక్టరేట్ పురస్కారం





(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 11)

తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు సాహిత్య సేవకు ఎనలేని కృషి చేసిన కంభం మండలం హాజరత్ గూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని, తెలుగు ఉపాధ్యాయురాలు ఆకవీటి.సరోజ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు.మంగళవారం ఒంగోలు ఎన్టిఆర్ కళాపరిషత్తులో హెూప్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ ద్వారా డాక్టరేట్ పురస్కారం,తెలుగు భాషా విశారద భూషణ్ పురస్కారాలను అందుకున్న ఆమెను పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఎంఈవోలు,సిఆర్పీలు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.ల

## స్విమ్స్ ఆధ్వర్యంలో సదాశివపురం, ఆరెలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కు విశేష స్పందన

### మహిళలకు మామోగ్రామ్ పరీక్షలు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఫిబ్రవరి 11)

స్విమ్స్ ఆధ్వర్యంలో మంగళవారం కెవిబి పురం పిహెచ్ సి పరిధిలోని సదాశివపురం సచివాలయం, ఆరె గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై చిత్రపటాల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కఠారి కుమార్, డాక్టర్ వాణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచులు రామ్మోహన్ వర్మ, అలివేలమ్మ, పంచాయతీ కార్యదర్శులు వరలక్ష్మీ, మణి, శశికుమార్, స్థానిక నాయకులు చలపతి రాజు, రవి, మనోహర్, ఎంపిహెచ్ఈఓ రవిచంద్రరాజు, పిహెచ్ ఎన్ఎస్ వెంకటమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు వి అనిత, సాయిపద్మ, ఏఎన్ఎంలు కె లక్ష్మీ, నీలవేణి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పాదిలిలో ఘనంగా గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 51 వ వర్ధంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 11)

పొదిలిలోని స్థానిక త్యాగారాజ స్వామి కళాక్షేత్రంలో మంగళవారం శతాబ్ది గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగశ్రీ, అపర్ణ, కృష్ణవేణి, శైలజ, మాధవి, లక్ష్మి, జలది మోహన్, చాగంటి రమణయ్య, శివ కోటి, మదార్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా షేక్ షఫీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 11)

ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మార్కాపురం చెందిన జర్నలిస్ట్ షేక్ షఫీ నియమితులయ్యారు. జర్నలిస్టుగా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ నిత్యం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ పరిష్కరించేలా చేస్తున్న షఫీ కి రాష్ట్ర పదవి వరించటం సంతోషంగా ఉందని ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముస్లింల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు వారి పేర్కొన్నారు.

## పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 11)

బాపట్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణ, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు స్థానం బాల గంగాధర్ తిలక్, నరాలశెట్టి శ్రీనివాసరావు, మామిడి రమేష్, ప్రసాద్, వల్లూరి భావన్నారాయ, బాపట్ల రూరల్ అధ్యక్షులు పేరెడ్డి, శ్రీహరి, భావన్నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com